The Planters Company. Ltd. Coonoor Nilgiris, S. India.

## ప్రీమియర్ లైఫ్ అండ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్డాఫీసు: "ప్రీమియర్ ఇన్‌స్యూరెన్సు బిల్డింగ్స్, మద్రాసు."

### మోటారుబండ్ల స్వంతదారుల కొక విజ్ఞాపన

ప్రీమియర్ లైఫ్ అండ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ మద్రాసు వారు మోటారు ఇన్‌స్యూరెన్సు ప్రారంభించి యిప్పటికొక ఏడాది అయినది. ఈ కంపెనీ మొదటి సంవత్సరములోనే స్వయముగా అద్భుతమగు విజయమును సాధించినది. 12000 లకు పైగా మోటారుబండ్లు ఇన్‌స్యూర్ చేయుటవల్ల ఏడాదికి రు. 8,00,000 ల ప్రీమియం ఆదాయము కలిగినది. ఈ కంపెనీని అభిమానించి, దక్షిణ భారతంలో "ప్రీమియర్" ను మోటారు ఇన్‌స్యూరెన్సు కంపెనీలలో ఆదర్శప్రాయముగా చేసినవారికి మా కృతజ్ఞతాభి వందనములు.

మా మోటార్ ఇన్‌స్యూరెన్సు పాలిసీహోల్డర్లను మావద్దనే వారి పాలసీలను పునరుద్ధరించి తమ ప్రేమాభిమానములను కొనసాగించవలసినదిగా వినయపూర్వక విజ్ఞాపించుచున్నాము. ఇంకా మోటారు ఇన్‌స్యూరెన్సుదారులకు, వారి బండ్లను మావద్దనే ఇన్‌స్యూర్ చేసుకొని ఈ దిగువ అధికసౌకర్యాలను గూడా పొందుమని మనఃపూర్వకముగా విజ్ఞాపించుచున్నాము.

| తక్కువ ప్రీమియం ! | వాయిదాల ప్రకారం చెల్లించుట!! | రు. 10,000 లకు ఉచిత అపాయపు ఇన్‌స్యూరెన్సు బెనిఫిట్ !!! |
|---|---|---|

కావలెను

ఆకర్షణీయమైన వరతులపై ఏజంట్లు లేనిచోట్ల స్పెషల్ ఏజంట్లు కావాలి.

వివరములకు: ఎం. ఎస్. బసవరాజయ్య, జనరల్ మానేజరు.

## రూ బీ సి రా లు

### ఫౌంటెన్ కలములకు - వ్రాతకు

### శ్రేష్ఠతకు దేశమంతటి విద్యావంతుల మన్ననబడసినవి

1. నిపుణులను రసాయన వేత్తలచే తయారుచేయబడినవి.
2. గడ్డకట్టక కలములలో చక్కగ ప్రవహించును.
3. దీనిలో వ్రాసిన అక్షరములు నీటితో చెరగవు. అక్షరములకు చక్కని మెరుగు నుండును.
4. పాళీలను తినవు - కలములలోని పాతమడ్డినికూడ కడిగివేయును. అన్ని రంగులలోను 2,12,24, బౌన్సులలో దొరకును.

కావలసిన చిరునామలకు ఆర్డర్లను ముందుగనే పంపప్రార్థన. మేము తయారు చేయు ఇతరవస్తువులనుకూడ వ్రాసి తెలిసికొనుడు.

ది రిలయన్సు ట్రేడింగ్ కంపెని, తెనాలి.

## పునర్యౌవనమును పొందుట



21 దినములలో తిరిగి బలసంపన్నుడవు కాగలవు. నరముల జూర్పల్లను, నీరసించిన శరీరతత్వము విశేషముగా ప్రజల బలహీనతకు కారణమగుచున్నది. వైద్యశాస్త్రము యీ అవకాశాన్ని పురస్కరించుకొని ఈ అనుమానాస్పదమైన మందులను యిచ్చి ప్రజల కష్టార్జితమును దోచుకొనుచున్నారు.

అనుభవము లేని రోగులు అట్టి అనుమానాస్పదపు మందుల నుపయోగించి ఆరోగ్యధనముల పోగొట్టుకొంటారు. అంతేకాక వారి జీవితము దౌర్భాగ్యస్థితికి వస్తుంది. జాతివారికి ఆరోగ్యవిధానశాస్త్రము, ఆరోగ్యపట్టుటకు నిపాలి పిల్సు కనిపెట్టబడినవి. అవి పోయిన ఆరోగ్యాన్ని 21 రోజులలో తిరిగి ప్రసాదించుటలో సాటిలేనివి. నిపాలి పిల్సు గత నలుబది సంవత్సరములుగా అనేకకోట్లమంది ప్రజలకు బాధా నివారణ చేసినవి.

### నిపాలి పిల్సు 21 రోజులలో పనిచేయు విధము

21 రోజులలోనే పునర్యౌవనము సంపాదింపవచ్చును. మొట్టమొదట మీ తాతదుతోనే గ్రంథులలో నిగూఢద్వారాలను కలగజేయంతోనే శక్తి సముద్రము నిండుగా నిండ్రుంది. అయితే 21 రోజులవరకు దానిని మీరు జాగ్రత్తచేసి వుండాలి.

ముఖ్యంగా చెప్పవలసినదేమంటే 21 రోజులవరకు నిగ్రహం చూపగలవారు, ఆ విధంగా నిశ్చయంగా ప్రతిజ్ఞ చేయగలవారే నిపాలి పిల్సును ఉపయోగించవలెను. అట్లు చేయలేనివారికి స్వస్థత చేయబడదు.

నోటు :- రెండుమందులు — ఒకటి లోపలికి సేవించడానికి రెండోది పైపూతకు.

| | |
|---|---|
| పూర్తి కోర్సు | రు. 10/- |
| పోస్టేజి | అ. 11/- అదనము |

ఆరోగ్యవంతులగుటకు యీ మందు వరము విశ్వాసంతో నుపయోగించి యీ నూతన శక్తిని పొందవచ్చును.

NIPALI PILLS PHARMACY,
(A. P. M) Mohalla Pir Gilanian, LAHORE.


కథానిక:

# చొక్కాలు

## కార్లకోపెక్

శేషమ్మ ఆతనిభార్య ఉన్నప్పటినుంచి ఆయింట్లో పంటలక్కగానే ఉంటూండి. భార్యపోయాకగూడా, ఆ యింట్లో ఆవిడ స్థానం అట్లాగే ఉంది. అతనికి ఇటూ, అటుకూడా వేరే ఎవ్వరూ లేరు. ఇంట్లో పనులన్నీ శేషమ్మే చేస్తూండేది. బజారు పనులుకూడా తెచ్చుకోవటం అతనికి అలవాటులేదు. పెద్దది, పనిముసుగు సగ్గుకొంటూ, బజారు పనులు తెచ్చుకోటంలో, అక్కడ విడ్డూరమేమీ కనిపించేదికాదు. కొత్తట్టలూ, చాకలితెచ్చిన బట్టలూ, అతని దీనవాలో పడ్డటం, చొక్కాలకు బొత్తాలు పెట్టడం, ఒకటేమిటి, ఇట్లుఅన్నాకఉండే అన్ని పనులూ ఆవిడే చేసేది.

అసలు ఏ పనులు చేస్తుంది ఏ పనులు చెయ్యటంలేనిది తెలుసుకొనే అజమాయిషీ అతనికుండేదికాదు. ఇట్లు అని పట్టించుకొనే స్వభావము అతనికేనాడూ సరిగ్గా అబ్బలేదు. చిన్నప్పుడు పెద్దవాళ్లు, పెద్దకూతుభార్య వాళ్ళింటి పనులన్నీ చూస్తూండేవారు. వేళలకు భోజనం, నిద్రతప్ప, ఆపనులన్నీ అతనికేమీ తెలిసేవికావు. తనకు తెలియకుండా జరగవలసిన అలవాటుపడ్డవాడికి ఆ ప్రదేశాలు ఇప్పుడు ఇతర వెత్తిలేకుండా ఆపనులన్నీ ఎప్పటిలాగే జరుగుతూ ఉండటంలో, విడ్డూరంఏమీ కనబడలేదు. ఆ స్వభావంలో జరుగుతాయా, జరగవా అన్న ఆలోచనలకు కూడా తావురాలేదు. శేషమ్మ వల్ల ఇంటిపనులన్నీ జరగకుండబట్టి, ఆ విలువ అనండి, ఏదన్నా అనండి, ఇన్నాళ్లూ తెలిసి రాకపోబట్టి శేషమ్మకు తనయింట్లో వంటలక్కనుమించిన విలువ ఏదీ అని ఎప్పుడూ కనబడలేదు. ఇవాళ మాత్రంగా శేషమ్మని ఇంట్లోనుంచి వెళ్లగొట్టాలనుకొనేటప్పటికి ఈ భారమంతా చటుక్కున ఆలోచన కొచ్చింది.

కొన్నాళ్లబట్టి అతనికి చూచాయగా అనుమానం తట్టుతూవచ్చింది శేషమ్మ తన యిల్లుదోచేస్తూవస్తూందని. ఎందుకు కాపిడీ చేస్తుందో మాత్రం తట్టలేదు. కాని అనుమానంవృద్ధి అవుతూవచ్చింది.

ఏదో ఆవిడ్య చూచాయగా అనుమానం తట్టుతూ వచ్చినా, ఇవాళ నిశ్చారణగా అనుమానం తనిలిరిది.

ఆ సాయంత్రం విందుకు రమ్మని స్నేహితులు పిలిచారు. చొక్కా తెల్లగుడ్డ తీస్తానని దీనవా తెలిచాడు. చిరుగుల చొక్కాలు అతుకులేసి కుట్టినవీ ఉప్పటివీ కనబడలేదు. పంచెలూ అంతే; మోస్తున్నప్పుడో చొక్కాలు అరకిజను కుట్టించినట్లు జ్ఞాపకం; ఎప్పుడో జ్ఞాపకం లేదు దీనికలోనో, సంకురాత్రికో!

"శేషమ్మా!"

శేషమ్మ వచ్చింది.

"చొక్కా లేవీ మంచివి తేవేం?"

శేషమ్మ దీనవా దగ్గరకెళ్లి పైచొక్కా తీసింది.

"అన్నీ చిరిగిపోయినయి. బాబుగారు కొత్తచొక్కాలు కొనుక్కోవాలి. ఇవ్వాళ్టికు కుట్టియ్యనా!?

ఈ మధ్యంతా ఇదే వరస బయలుదేరింది. కొనే మధ్య మధ్య చాలామాట్లు తనకొత్తచొక్కాలు కొన్నట్లే జ్ఞాపకం ఎప్పుడు కొన్నాడో! ఏంయేడు అో!

ఇదివరి రకవిషయాలన్నీ ఎవడికి జ్ఞాపకముంటాయి: ఇవే చూసుకొంటాడా: లేక...తన 'పురాతొక్కాల్యాల మధ్య...చిందరవందరి.

పిండులకూ పబ్బాలకూ అప్పుడు మధ్య తనూ ఎక్కడికి ఎక్కడ వెళ్ళుబడేలేదు. స్నేహితులూ స్నేహాలూ అన్నీ సన్నగించే, పెద్దఈడు పైన బడుతూంది. ఇవాళ మళ్లీ పూర్వ స్నేహితులెవరో ఆహ్వానిస్తే, కాస్త ఉబలాటం కల్గింది. తీరా చూస్తే ప్రత్యేమవ పంచా, చొక్కాకూడా లేవు.

అతనేమీ వాట్లుపడక చూస్తూ కూర్చొనేటప్పటికి మెల్లగా వచ్చిన శేషమ్మ ఆచొక్కా అక్కడే దర్శించిమాద పడేసి, తనపని చూసుకొనేందుకు లోపలికి పోయింది.

"కొత్తచొక్కాలు కొనుక్కోవాలి" పనుట ఈమధ్య శేషమ్మ చాలామాట్లు చెప్పట్లు అనిపించింది. ప్రతిసారీ తమ అవసరాలు చూస్తూ కొన్నట్లే జ్ఞాపకం. అన్నీ ఏమయ్యాయో.

పిసినారి ద్రవ్యాలు మంచుకుల్లాగి కనబడటం మొదలెట్టాడు. చొక్కాలు కొనుకోలేనని కాదు! కొనిపోయిన యన్న అమరుగారల్ల పుట్టిన చిరాకు గోలే అన్ని తిరుగుతూన్నాడు. చూస్తూన్న కొద్దీ, ప్రాచర్యంమంచీ తనదగ్గిర ఉన్న వస్తువులేవీ ఇంకా చాలాకాలాయి కట్టుకోలేదంటం. ఇంత గడిలో ఉన్న వస్తువులన్నీ తిరగవేశాడు. చాలా వస్తువులు మాయమయ్యాయి. ఇన్నేళ్ళనుంచీ ఎప్పుడు పోయాయో ఏవిపోయాయో, ఎలా పోయాయో జ్ఞాపకమయ్యే మాత్రం అనుమానం బుజబుజగా మనస్సులో తయారవుతూంది) తెలియదు. కాని చినవాటి నుంచీ చూస్తూవచ్చిన జ్ఞాపకం వస్తువులు తన పిత్రార్జితాలు, తన భార్యతాలూకువి, చిన్నచిన్న వన్నెన్నో మాయమైపట్ల నిపించాయి.

ఇన్నీ శేషమ్మ దొంగతనమే! ఎందుకు చేసి ఉంటుంది? అంటే శేషమ్మ, తిండి తిప్పలూ, అన్నీ ఇక్కడే ఆయెను! ఇది దొంగతనం చెయ్యాలని బుద్ధి ఎందుకు పుడుతుంది? అయినా చొక్కాలూ పంచెలు ఎత్తుకుపోయి శేషమ్మ ఏంచేస్తుంది! శేషమ్మకు కొడుకులూ మనవలూ ఎవరూ లేరాయను.

అతనికి చటుక్కున జ్ఞాపకం వచ్చింది. ఎప్పుడో ఒకసారి తనదూరపు మేనల్లుడి కొకడికి స్కూలు ఫీజానికి డబ్బుకావాలని తన నడిగి తీసుకొంది. ఇప్పటికి చాలా ఏళ్ళయింది. తమా శేషమ్మకి ఒకచుట్టముంటూ ఒకడున్నాడన్నమాట ఇన్నాళ్ళు మరిచిపోయాడు. ఇప్పుడు చటుక్కున జ్ఞాపకం వచ్చింది. అదేసంగతి! ఇన్నీ ఆ వధనెవడికో కట్ట బెడుతూందన్న మాట. తన కొత్తచొక్కాలు పంచెలూతనకు కొడుక్కనేందుకు కట్టు కొనేం దుకు ప్రాప్తిలేదుగాని ఆ వెధవెవరో కట్టుకుంటున్నా డన్నమాట! అతనికి ఒళ్లు గుగ్గున మండిపోయింది. ఒక్కసారి వంటిం టి గుమ్మందాకా ఒడుదుడుకుగా నడిచేడు.

"నువ్వు వ్యభిచారిరువు" అని కేకవేశాడు. ఆకేకలో అతనమకొన్న గాంభీర్యం ఏమీ రాలేదు కాని అరాస్తుగా అరచేటప్పటికి శేషమ్మచేతిలో పని క్రింద పారేసి తెల్లబోతూ మిడిగుడ్లెట్టుకు చూసింది. ఆ స్థూలకాయం ఆ ఆత్రంలో కుదేసిన పిండిబస్తాలాగా వణకులు తెచ్చుకొంది. గడ్డంక్రింద చెవులదాకా పేరుకొన్న కొవ్వుమడతలు దడదడలాడేయి.

శేషమ్మ నోరు విప్పబోతూంటే వంటింటి తలుపు తడిమనిపించి అతను మళ్ళీ తన గదిలోకి పరుగెత్తుకువచ్చాడు.

శేషమ్మని నిమ్మనాల్సిందే! కాని! అప్పుడు అతని కాలోచనతట్టింది. శేషమ్మని పొమ్మంటే తనకు తిండిఎట్లా! హోటలులోనే తినటాను - ఈ రోజుల హోటలుకూళ్లు జ్ఞాపకంవచ్చి కొంత చెరుకుపుట్టినా మళ్లీ స్థాయి చిక్కించుకొని పొమ్మనాల్సిందే అనుకొన్నాడు.

అయితే తిందంటే హోటలులో సారుగుంది కాని స్నానానికి వేడినీళ్లు - అబుకవలేరుకు ఇటు కదలేరుకు పైచెయి పీటాలు ఇంటిచిన్న చిన్న పనులూ - ఇట్లాంటివన్నీ ఎట్లా?--ఇన్నాళ్లుగా జరుగుతూన్నట్టుగా తెలియని చిన్న పనులన్నీ లక్ష్యజ్ఞాపకంవచ్చి, కొత్తమట్టి ఆలోచించాడు.

ఆలయినా, ముందు శేషమ్మసేరం ఎంతవరకుందో నిర్ధారించి మరీపొమ్మనాలి! ఎట్లా? వంటింట్లో శేషమ్మ కాపడిపెట్టి అదీవదకాలి. శేషమ్మఇల్లు వదలదాయ. ఎట్లా!

ఆలోచించి బజారు పనులు అగుమంగెలుగుంటలుపట్టినా పట్టేపన్ని ఒకజాబితా వ్రాసి శేషమ్మకిచ్చాడు. శేషమ్మ స్థూలకాయంవల్ల మొగంలో ధుమధుమలుకాళ్ళ పాటట్లన్నాకి వచ్చేగుడుకు అవధిచాలదేగు. చిడిముడి మొగంతోనే, వంటట్లు గొణుగుపెట్టి, బజారు బయలుదేరింది.

ఆవిడ సంగుమలుపు తిరిగేదాకా తన కిటికీలోంచి తొంగి తొంగి చూసి, వీధితలుపు దగ్గిరకేసివచ్చి వంటింటికేసి బయలుదేరాడు.

తన దొంగతనానికి బయలు దేరినట్లుగా నుండెలు నడదడా కొట్టుకొంటున్నాయి. మునిగాళ్ళమీద కొన్ని అడుగులు నడవాడు. దొంగతనం చెయ్యబోయాన్నట్టు భయం లిగ్గివందుకు చిక్కు పోపం పోచి, నడుమధుర గబగబాడిచి వంటగది గొళ్లెం తీసాడు. కొళ్లెం చప్పుడుకు తలుపు తెల్లబోడానికి మళ్లీ భయం వేసింది. కెవ్వుమనే లోపలికి అడుగుపెట్టాడు.

వంటగదిల్లాలా ఖాళీ కాగుడ్డ ఉంది. చక్కనిపిట్ట కంటుంటుంది.

కానిపట్టి పైపూరి వడిచాడు. పెట్టెకు తాళం వేసి కనబడుతూంది తాళం కనబడలేదు. దొంగతాళం తీసి పరుగాన్నాలు చేశాడు. తూరలు తగిలే బాసకనబడినే. తాళం మొదలు కనబడుతూంది గీరుకు పట్టుతప్పు. తాళం మగలో కనబడకపోయే. చిరకి తీసికట్టగ, ఎలాగ కట్టేశాడైకిలాగాడు. పెట్టెనూలు తేలిగ్గా వచ్చింది. తాళ మేలేదు.

పెట్టెలో తన వస్తువులన్నీ అరవరికగా పట్టిపేశాన్నాయి. తన పెళ్ళాం, కొడుకు ఫోటోలు, నాన్నగారు, తాతగారు, దుర్గాదేవులు ఇట్లాంటి ఇన్నో పాతవస్తువులు కనబడ్డాయి. తన సంక్రాంతినాడు తెచ్చిన అరపెజను కొత్తచొక్కాలు మడతలు మడతలుగా దారం కట్టివున్నాయి. ఇస్త్రీబట్టలు పెట్టె నిండా ఉన్నాయి.

అతనికి ఒళ్లు ఉడుకెత్తిపోయింది. కోపం ఎక్కువై, చివరకు విసాదంగా పరిణమించింది.

"శేషమ్మ చివరకు నువ్వుచేసేపని పని ఇదా!" అని నిట్టూర్పు విడిచాడు.

ఆకొత్త చొక్కా ఒకటితీసి తన చొక్కాతిప్పి తొడగపోయాడు. మెడ పట్టీ సరిచెయ్యవందున బిగిసి, తొడగపోతే, కొద్దిగా చిర్రుమంది. జడుస్తూ చొక్కా తొరగా మడిచి మళ్లీ పెట్టెలో పెట్టాడు.

శేషమ్మ ఇప్పుడు లోపలికి వస్తే! ఆ విధ భయపడాల్సిందే, తన కెందుకో భయ వేసింది.

గబగబా ఆ చొక్కా విప్పేసి పాత చొక్కాయే తొడుక్కొని, ఆచొక్కా నాడావుడిగా మడతపెట్టి, పెట్టెలోతో వెయ్యకుండానే, బైటికివచ్చేసి, శేషమ్మ యింట్లోకి రాబోతోందని తోచగానే బైటికి వెళ్ళిపోయాడు.

విందులో కూర్చుంటే, తన చొక్కా తీసుకు కోటుమీద మరకలే అంతా చూసి లోపల వవ్వుతున్నాలేమో అనుకొని మూలమూలకొచ్చి కూర్చున్నాడు. కాని అసలక్కడ తన నక్కువగా చూస్తున్నవాళ్లే కనబడలేదు. పరిచయస్థులే తిక్కువగా ఉన్నారు. ఆ పరిచయాలుకూడా సన్నగించి పోయాయి. తన ఏభైఏళ్లూ ఒక్కసారిగా సంపూర్ణ వృద్ధాప్యాలా అనిపించి నమ్మదిగా బైటికి వచ్చేశాడు.

చల్లగాలిలో నాలుగడుగులు ఇంటి ముఖంగా సాగేటప్పటికి మళ్ళీ శేషమ్మ జ్ఞాపకంవచ్చింది. ఏమా తెచ్చుకోటానికి అడుగులు గట్టిగా వేయటం మొదలెట్టాడు. శేషమ్మను ఎల్లా ఎల్లా తీవ్రంగా మందలించుకోవాలో అంతా అవగ్రహంగా వల్లవేసుకొన్నాడు.

తీవ్రంగాకోప్పడుతాడు. శేషమ్మ వణుకుతూ ఏడుస్తూ పాదాక్రాంతురాలవుతుంది. తాను మహా నిదానంగా కోప్పడి, ఈ సారికి క్షమించాను ఇకముందు చెయ్యకు బుద్ధి తెచ్చుకో అని గంభీర్యం చూపిస్తాడు. చెయ్యవలసిందంతా కళ్ళకు కట్టినట్లు స్ఫుటంగా కన్పిస్తుంది.

గుమ్మంలో అడుగుపెట్టేటప్పటికి మళ్ళీ ఏమా ఆంతా మాయమైపోయింది. వంటింటి తలుపుమూసేఉంది. లోపలదీపం కనబడుతూనే ఉంది. మునివేళ్ళమీద తలుపు దాకా వెళ్లి సందుల్లోనుంచి చూశాడు. శేషమ్మగది మధ్యగిలబడి, తనదొంగ చిన్న పెట్టెనుగూర్చి తీస్తోచిరాకుగాఉంది. పంట సేవళ్ళి గదమాయించటానికి స్థయిర్యం చాలలేదు. స్థయిర్యం తెచ్చుకొనేందుకు ముందేవ్యాదా నడిచి సరాసరి తలుగడకివచ్చి తలుపుతీశాడు.

తన కొవడిపెట్టెలో చూసిన బట్టలూ, సుళ్ళూ, అన్నీ తన బట్టలూ జాగ్రత్తగా పడేసి ఉన్నాయి. తనకు తెలిసిందని శేషమ్మకు తెలిసింది. ఇకవచ్చి క్షమాపణ కోరుతుంది. గుండెనిబ్బరం చేసుకోటానికి గదిలో అటూయిటూ తిరుగుతున్నాడు. ఎంతసేపటికీ శేషమ్మ రాలేదు.

వంటింట్లోనుంచి పెద్ద మూలుగూ గుప్పుగా మోకాళ్లమీద మనిషి కూలబడిపోయిన చప్పుడూ వినబడ్డాయి. ఇంక పట్టలేక వంటింటి దగ్గరవల్లి, "ఇదిగో ఈ మాటుకు క్షమించాను. ఇంకెప్పుడూ చెయ్యకు" అంటూ మని గుమ్మందాకా వెళ్లాడు.

ఇంతలో తలుపు ఛప్పున తెరుచుకొని శేషమ్మ ప్రత్యక్షమయింది. మొగమంతా ఏడుపుతో వాచిపోయి కళ్లుబడిపోయి ఉన్నాయి.

తెల్లబోయి "శేషమ్మ" అన్నాడు సన్నగా దొంగరు గొంతుకతో, పోయిన ఏడుపుకోపం మిళితమై "ఇదా ఇన్నాళ్లనీవకు నాకు ప్రతిఫలం, ఇదేనా అంటా! నేను దొంగనయినట్లు, ఏం తేడా నని నాకీతప్పు" అంటూ కేకలు మొదలు పెట్టింది

"అదికాదు శేషమ్మా. మరి ఇన్నీ నువ్వుతీసుకోవడం. చూసు. తీశావా లేదా నిజం చెప్పు?"

శేషమ్మ ఆమాటే వినపించుకోలేదు. "ఛీ! ఛీ! ఇంత అవమానపరచటమా, దొంగదాన్నో, కొమ్మరిదాన్నో అయినట్టు-నా పెట్టెలన్నీ వెదకి ఇంత నీచపరిచినందుకు, నన్ను ఏంచేశానని నన్నింత లోకువకట్టావు! జన్మలో ఇట్లాంటి అవమానం ఎరుగనుండనుకొన్నావా! నేను దొంగనా! దొంగనటండీ, దొంగనా, నిజం చెప్పండీ! నామీటులం ఎల్లాంటిది, నూనెలం ఎల్లాంటిది—ఛీ ఛీ నాకింతటి అవమానమా," అంటూ గావు కేకలు పెట్టింది.

అతనికి నుద్ధ మింగనుపడలేదు. "అదికాదు శేషమ్మా! మరి ఇన్నీ నీ పెట్టెలో ఎల్లా వచ్చాయంటావు, నాని నిజంచెప్పు! ఇవి నీవా? నావా?"

"ఎదుకండీ, నన్నేం అడుగుతారు."

అంటూ ఇంకా పెద్దపెక్కలు మొదలు పెట్టింది. "ఎంత నిస్సిగ్గు! ఎంత నిస్సిగ్గు!" ఏదో ఏనాదిదాన్నయినట్టు-నా పెట్టెలన్నీ సోదా చేస్తారా" అని కీచుగొంతుకతో "ఇంకొక్కక్షణం ఇక్కడుండను. ఇదిగో ఈ రాత్రే వైలుదేస్తాను"అంటూ పెద్ద ఏడుపు మొదలుపెట్టింది.

అతను కంగారుతో, "అది కాదు శేషమ్మా నిన్ను వెళ్ళగొట్టానంటంలేదు. పోనీలే జరిగిందేదో జరిగింది. ఇకముందు జరగనీయకు. ఆ విషయం అసలు నేనెత్తనే లేదుకదా, ఏడవకు ఇప్పుడు నువ్వెక్కడికో వెళ్లక్కరలేదులే" అన్నాడు.

కళ్లనీళ్లు పొర్లుతూ "ఇంకవళ్లనన్నా కుదుర్చుకోండి! నేను పొద్దుటిదాకా కాదుకదా, ఇక్కడ్కక్షణం ఇక్కడ ఆగను! కాదూ, ఏదో కుక్కనో పందినో చూసినట్టు, ఇంత నీచమా—అన్నిటికీ పడిఉండటానికి నా కేమంత కర్మం కాలింది- ఇంకా సిగ్గులేకఇక్కడుంటానా. పెయ్యికారు లక్ష యిస్తే ఉంటానా, పోయి వీధిలో, చెట్టుక్రింటైనా పడుకొంటాగాని. ఇంకిక్కడుంటానా!"

"అరె! ఏమిటి శేషమ్మా! నీకేమన్నా కోపం వచ్చేందుకుసేనేమన్నాను. అయినా నువ్వు చెయ్యలేదని—"నీరసంగా వాదించాడు.

"కోపంవచ్చే మాట కేముంది, లక్ష సార్లు అంటారు దానికేముంది-నా పెట్టెలన్నీ వెదకటమా-అంత దొంగదాన్ని అయినటు, అసలెరుకయినా నా కెప్పుడైనా ఇంత అవమానం చేశారా, ఇంత సిగ్గుచేటా ఛీ, జన్మలో జరుగుతుందనుకొన్నానా, ఏదో దోవనుపోయే ఏనాదిదాన్నయినట్టు" అంటూ ఏడుపూ, పెడబొబ్బలు మొదలు పెట్టింది.

అతనికంతా అయోమయమనిపించింది. ఇంతగా, పందికొక్కులా అన్నీ దొంగతనంచేసి, పశ్చాత్తాపమూలేదు, ఏమీలేదు, సరిగదా, పైగా, ఎదురు తనకేదో అవమానం జరిగిందని పెడబొబ్బలు. ఏమైనా పిచ్చెత్తిందా?

కదిలి గదికివచ్చేశాడు. కాస్త నిదానంగా ఆలోచించాడు. ఆలోచించిన కొద్దీ, శేషమ్మమనస్థితిఅర్థమై, సానుభూతికల్గింది.

అందరికి ఏవో లోపాలుంటానే ఉంటాయికదా! ఎవళ్ళన్నా వేలెట్టి చూపినప్పుడే ఆబాధ! అని అనుకొన్నాడు. మానవుడి కంత నైతిక సున్నితత్వం ఉందో! కాస్త మనలోపం మీద ఎవ్వళ్ళన్నా వేలెట్టి చూపిస్తే కోపటప్పటికి బాధతో కేకలు పెట్టేరాగాలు తీస్తాంకదా! నేరస్థుడిని విచారించటంలో, నేరంజరిగినవాళ్లను కూడా విచారిస్తున్నామేమో!

బల్లముందు కూర్చుని, బల్లమీద ఉన్న చొక్కాలు ముట్టుకొన్నాడు. తన వస్తువులు మళ్లీ దొరికాయన్న సంతోషమేమీ లేదు. ఏదో విషాదమే, ఆస్పర్శలో గోచరించినట్లయింది.

("షర్టు" కథకు అనుకరణ)

## THE CANARA INDUSTRIAL & BANKING SYNDICATE LTD.

### కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్, లి॥

స్థాపితము : 1925.

మదరాసు ఆఫీసు : సెకండ్ లైన్ బీచ్, మదరాసు

మా సేవింగ్సు బ్యాంక్ సర్వీసు.

(1)

మంచిప్రకటనలు మా బ్యాంకికి కాతాదార్లను తీసుకవచ్చునని నేను విశ్వసిస్తాను. కాని... తెలివితేటలతో సహాయకారియగు సరకులపు సర్వీసుమాత్రమే, వారు నిరంతరం రావడానికి, వారి స్నేహితులను గూడా తీసుకరావడానికి పనికి వచ్చును.

ఆస్తులు రు 4,25,00,000 మించినవి.

టి. ఏ. పాయ్, బి. కాం. (బొంబాయి) ఎ. ఐ. ఐ. బి., యఫ్. ఆర్. ఇ. యస్. (లండన్) జనరల్ మేనేజరు.

లాభాముపైన ఆసలు బంగారు రేకు అంటించి తయారుచేసిన నగలు. 10 సం॥ గ్యారంటీ, 600 ఆభరణములు క్యాటలాగు కోరిన పంపబడును.




లోకల్ ఏజంట్సు :—జి జనరల్ యంత్రశ్రీల్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, మాగ్నెట్ హౌస్, బ్రాంచ్ రోడ్, మదరాసు, మరియు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాద్.

కావలెను

చౌకరకపు సిగరెట్లు, నిప్పుపెట్టెలు, పప్పులు, కలనూనెలకు ఏజంట్లు కావలెను. మప్పులకు, మసలులకు, 1947-వ సంవత్సరపు ఉచితకాలెండరుకు వ్రాయుడు:

FEDERAL INDUSTRIES,
No. 330. Lahore. 2 (2-88)

## లకోటాప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి పీటలపేరు పంపిన దేవీమహిమచే పలితముగ వ్రాసి మీ పీటకవరు సహా పంపుటకు రు 2/- పంపిన పలితం వెంటనే తెలియ 3/- పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడు.

బలిష్టమైన ఎంతకాలము నుండి ఏ కారణ చేత నయినను ఒకటి రెండు నిముషాలలో "చుంబకి రేచని" "Chumbaki - Rechani" వల్ల గక్కుటయును. ఒక వైద్యప్రవీణునిచే తయారుచేయబడి గత 30 యేండ్లనుండి ఆయుర్వేదమందు నుపయోగపడుచున్నది. గ్యారంటీ. తపాలాకు గూడ పనికొనంపును. ఒకటి రు 3-12 లు పోస్టేజి అదనము అ 12 ణా.

సంతాన నిగ్రహం నిరపాయము మరియు సులభము పద్ధతులు "దంపతి సఖి" 'Dampati - Sakha' సంబంధి సహిత్రపుస్తకములలో నుండును. బాల్యకాలపుతత్వ రు 4-4 పుస్తకాలు ప్రతిమనకు రు 1-8 లు.

Kaviraj M. KAVYATIRTHA,
70 Cornwallis Street, Calcutta.

మిత్రులు అండ్ సంస్థ, 157, బ్రాడ్వే, మద్రాసు.

లోకప్రసిద్ధిపొందిన

## వి. వి. రాజన్ అండ్ కంపెనీవారి

శ్రేష్ఠమైన సుదర్శన చూర్ణం R. S. సుగంధ మూస్కబాడి. అన్నిటిలో సాటిలేనిది. వర విదరములకు వ్రాయుడు.

తయారుచేయువారు:—

వి. వి. రాజన్ & కంపెనీ, ఆర్కోణం, Arkonam, N. A. Dt.